


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 12 సంచిక : 266 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 31 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :266 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 31 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్

- నాయుడుపేటలోని జిందాల్ ప్లాంట్‌లో చెత్త నుంచి విద్యుత్ తయారీ
- ఉత్పత్తి, వ్యయం తదితర వివరాలను తెలుసుకున్న పవన్ కల్యాణ్
- కాకినాడ జిందాల్ ప్లాంట్ పై ఆరా తీసిన డిప్యూటీ సీఎం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే) ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడిన

- మిగతా 2లో



# గొడ్డలి పార్టీ.. అరాచకత్వం

## వైఎస్ జగన్‌ది హత్యా రాజకీయమే

- ఇప్పుడిప్పుడే ఆయన అరాచకాలు వెలుగులోకి..
- కడప జిల్లాలో పాలెగాళ్ల రాజ్యం పుస్తకం చదివితే నిజాలు తెలుస్తాయి.
- తుపాకీ పట్టడంతో మావోయిస్టులు విజయం సాధించలేకపోయారు
- హింసతో ఎవరు ఏమీ సాధించలేరు
- అమరావతి మీడియా సమావేశంలో చంద్రబాబు

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్: గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారు. మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారాన్ని సాధించలేరు. వీళ్లు మాత్రం గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారు? వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉంది. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉంది. ఆమె పోరాటం వల్లే ఇప్పటికీ ఆ హత్య కేసు సజీవంగా ఉంది. నేటి తరానికి కూడా వీళ్ల హత్యా రాజకీయాలు తెలుస్తున్నాయి"



## ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు మంత్రి కందుల దుర్గేష్!

- మే 31 నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని నిర్ణయం
- సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామన్న దుర్గేష్
- నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని సూచన

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీ టి సరఫరాను క్రమబద్ధీకరిం చేందుకు నీటిపా రుదల సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు

- మిగతా 2లో



## ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు

- ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేటీకరించబోతున్నారంటూ ప్రచారం
- నిరసనలకు దిగిన ఎంప్లాయీస్ యూనియన్
- ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదన్న రాంప్రసాద్ రెడ్డి

- మిగతా 2లో

# ప్రణయ్ ప్రకాశ్ విలాసాలు, నగదు కట్టల గుట్టు విప్పిన సిట్ ఛార్జిషీట్!

- ప్రణయ్ ప్రకాశ్ ఆర్థిక లావాదేవీలను ఏసీబీ కోర్టుకు సమర్పించిన సిట్
- డిస్టిలరీల నుంచి వందల కోట్ల వసూళ్లు
- దేశ విదేశాల్లోని అత్యంత ఖరీదైన హోటళ్లలో బస

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ దర్యాప్తులో అత్యంత కీలకమైన మైలురాయి నమోదైంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం... ఏసీబీ కోర్టులో మరో అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఈ తాజా ఛార్జిషీట్‌లో నిందితుడు ప్రణయ్ ప్రకాశ్ ఆర్థిక లావాదేవీలను సిట్ ఆధారాలతో కోర్టు ముందు ఉంచింది. సిట్ సమర్పించిన నివేదిక ప్రకారం.. వివిధ డిస్టిలరీల నుంచి వందల కోట్ల రూపాయల మేర వసూళ్లకు పాల్పడిన వ్యవహారంలో ప్రణయ్ ప్రకాశ్ అత్యంత కీలక సూత్రధారిగా వ్యవహరించారు. ఈ వసూళ్ల పర్వంలో ఆయన ఒంటరిగా

- మిగతా 2లో



## జూన్ 3న సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం...

### అది చాలా మంచి రోజన్న వాస్తు నిపుణుడు

- సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నిక
- ప్రమాణ స్వీకారం ఖరారు చేసిన వాస్తు నిపుణుడు గురూజీ ఆరాధ్య
- జూన్ 3 సాయంత్రం 5:15 గంటలకు వృశ్చిక లగ్నంలో కార్యక్రమం

పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. జూన్ 3వ తేదీ సాయంత్రం 5:15 గంటలకు ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. వాస్తు నిపుణులు గురూజీ ఆరాధ్య స్వయంగా ఈ ముహూర్తాన్ని నిర్ణయించినట్లు శనివారం ప్రకటించారు. శివకుమార్ నివాసం వద్ద మీడియాతో

- మిగతా 2లో





## ఆధునిక యుద్ధాల్లో ఏఐ కీలకం.. భవిష్యత్ యుద్ధాలకు అదే ఆయుధం

పెన్ పవర్ డెస్క్:ఆధునిక యుద్ధ క్షేత్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతోందని, వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందని

- మిగతా 2లో

## దేశరక్షణ కోసం 'ధర్మ హింస' అవసరమే

- కేవలం అహింసతోనే సమస్యలు పరిష్కారం కావన్న ఆదిత్యనాథ్
- దేశాన్ని, ధర్మాన్ని కాపాడేందుకు ధర్మ హింస కూడా అవసరమేనని వ్యాఖ్య
- సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన

- మిగతా 2లో



# ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ



## అమెరికా రక్షణ మంత్రి హెగ్సెత్ ప్రశంసలు

- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక కీలక శక్తి అని కొనియాడిన అమెరికా
- సింగపూర్‌లోని షాంగ్రి-లా సదస్సులో యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలు
- భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరిస్తోందని ప్రశంస
- మిత్రదేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాలని అమెరికా పిలుపు

పెన్ పవర్ డెస్క్:ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక 'శక్తివంతమైన దేశం' అని, ప్రాంతీయ బలాల సమతుల్యతకు కీలకమైన శక్తిగా నిలుస్తోందని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్

- మిగతా 2లో

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

- సీయూఈటీ యూజీ 2026 పరీక్షల్లో సాంకేతిక లోపం
- పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం
- సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన
- విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారంటూ కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం

- మిగతా 2లో



## రాజస్థాన్‌లో భారీ ఇసుక తుఫాను... పట్టపగలే చీకట్లు!

- రాజస్థాన్‌లోని పలు జిల్లాలను ముంచెత్తిన ఇసుక తుఫాను
- చురు, బికనీర్, శ్రీ గంగానగర్‌పై తీవ్ర ప్రభావం
- అరగంట పాటు దట్టమైన ధూళితో అంధకారంగా మారిన వాతావరణం
- పశ్చిమ అలజడుల కారణంగానే ఈ తుఫానులు అని వెల్లడి
- ప్రస్తుతానికి ప్రాణనష్టంపై ఎలాంటి సమాచారం లేదు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### నాగబాబు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నారా? నిజమెంత?

జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు రాజ్యసభ పదవి దక్కే అవకాశాలున్నాయి. జనసేనకు కేటాయించే ఒక్క దానిని నాగబాబుకు ఇవ్వాలని పవన్ డిసైడ్ అయినట్లుంది. ఈ మేరకు పార్టీలో ప్రచారం జరుగుతుంది. నాగబాబు ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ అనేక సమీకరణాలతో ఆ ప్రతిపాదనను పవన్ కల్యాణ్ పక్కన పెట్టేశారు. నాగబాబుకు ఇక మంత్రి వచ్చే అవకాశం లేదు. అందుకే ఆయనను పెద్దల సభకు పంపితే ఢిల్లీ స్థాయిలో పార్టీకి, తనకు అండగా ఉంటారని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇందుకు నాగబాబు కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**అనేక కారణాలతో...**

నాగబాబుకు మంత్రి పదవి వస్తుందని ఇటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, అటు టీడీపీ అధినేత చంద్రబాబు కూడా మీడియా ఎదుట బహిరంగంగానే చెప్పారు. కానీ సామాజికవర్గాల సమీకరణ నాగబాబు మంత్రి పదవికి అడ్డంకిగా మారింది. ఇప్పటికే జనసేనకు చెందిన ఇద్దరు కేబినెట్ లో ఉన్నారు. పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్ ఉండటంతో నాగబాబుకు కూడా మంత్రి పదవి ఇస్తే తప్పుడు సంకేతాలు వెళతాయని పవన్ కల్యాణ్ ఆ ప్రతిపాదనను తిరస్కరించినట్లు చెబుతున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పటికే తనను ఒక కులానికి పరిమితం చేయవద్దని పదే పదే చెబుతుండటం కూడా ఈ ప్రచారానికి కొంత ఊతమిస్తుంది.

**ఎప్పుడో దక్కాల్సి ఉన్నా...**

నాగబాబుకు ఎప్పుడో మంత్రి పదవి దక్కాల్సింది. అయితే పవన్ కల్యాణ్ అన్ని రకాలుగా ఆలోచించి నాగబాబును కేబినెట్ లోకి తీసుకోకూడదని నిర్ణయించారని సమాచారం. నాగబాబును కాకుండా మరో బీసీ వర్గానికి మంత్రి పదవి ఇస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి కొంత రాజకీయంగా ఉపయోగంగా ఉంటుందన్న అంచనాతో నాగబాబును ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించి రాజ్యసభకు పంపాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. తన సోదరుడికి ఆ పదవి ఇస్తే కొంత గౌరవం కూడా ఇచ్చినట్లవుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని చెబుతున్నారు. అయితే దీనిపై ఇంకా అధికార ప్రకటన రాకపోయినప్పటికీ జనసేన పార్టీ రాజ్యసభ పదవి లింగమనేని రమేష్ కు కాకుండా నాగబాబుకు ఇవ్వాలని డిసైడ్ అయినట్లు జరుగుతున్న ప్రచారంలో నిజమెంత అనేది త్వరలోనే తెలియనుంది.

### మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు.సర్వర్ లోపం కారణంగా కొన్ని పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. విద్యార్థులను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించామని, పరీక్ష సమయం కోల్పోయిన విద్యార్థులకు నష్టపరిహారంగా అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ, ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు" అని ఆయన ఆరోపించారు.భారత్‌ను 'విశ్వగురువు'గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

### ఆధునిక యుద్ధాల్లో ఏఐ కీలకం.. భవిష్యత్ యుద్ధాలకు అదే ఆయుధం

- మొదటి పేజి తరువాయి

భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. మారుతున్న యుద్ధ తంత్రంలో వస్తున్న సంక్లిష్టతలను అధిగమించేందుకు కొత్త టెక్నాలజీలు తప్పనిసరిగా అవసరం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శనివారం నాడు పుణేలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో 150వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌ను సమీక్షించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రస్తుత యుద్ధ క్షేత్రాలు భారీ స్థాయిలో సమాచారాన్ని సృష్టిస్తున్నాయని, అనేక రకాల వనరులు ఇందులో భాగమవుతున్నాయని జనరల్ ద్వివేది వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో కమాండర్లు, సైనికులు వేగంగా సమాచారాన్ని విశ్లేషించి, తక్షణమే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. "యుద్ధ వేగం ఎక్కువగా ఉన్నప్పుడు, వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అదనపు సాంకేతిక మద్దతు అవసరం. ఇక్కడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవసరం ఏర్పడుతుంది. భారీ వనరులను ఒకేసారి నియంత్రించడం కష్టమైనప్పుడు ఏఐ సాయపడుతుంది" అని ఆయన తెలిపారు.నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో 'అబ్జర్వ్, ఓరియెంట్, డిసైడ్, యాక్ట్' (ఓఓడీఏ) అనే సైకిల్ ఉంటుందని, సంక్లిష్ట పరిస్థితుల్లో దీనిని వేగవంతం చేసేందుకు ఏఐ టెక్నాలజీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. ముఖ్యంగా స్మాల్ లాంగ్వేజ్ మోడల్స్, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ వంటివి సమాచారాన్ని వేగంగా ప్రాసెస్ చేయడానికి, వనరులను సమర్థవంతంగా కేటాయించడానికి దోహదపడతాయని అన్నారు. ఇదే సమయంలో సైనిక కార్యకలాపాల్లో డ్రోన్ల పాత్ర కూడా గణనీయంగా పెరిగిందని జనరల్ ద్వివేది హైలైట్ చేశారు. "ప్రస్తుత వాతావరణంలో, శత్రువుల నుంచి డ్రోన్ల ముప్పు అధికంగా ఉంది. వాటిని ఎదుర్కోవడానికి మనకు కౌంటర్-డ్రోన్ వ్యవస్థలు అవసరం. అదే సమయంలో, మన డ్రోన్లను కూడా సమర్థంగా ఉపయోగించుకోవాలి. యుద్ధ క్షేత్రంలో వనరులు భారీగా పెరిగిపోయాయి" అని ఆయన పేర్కొన్నారు. డ్రోన్లు, సెన్సార్లు, నిఘా పరికరాలు వంటి వాటిని సమర్థంగా నిర్వహించడానికి ఆటోమేషన్ తప్పనిసరి అని, ఇందుకు ఏఐ కీలకమైన సాధనంగా నిలుస్తుందని జనరల్ ద్వివేది అభిప్రాయపడ్డారు.

# గొడ్డలి పార్టీ.. అరాచకత్వం

- మొదటి పేజి తరువాయి

"నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లులపై కేంద్రం పట్టుదలగా ఉంది. ఇవి దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి. రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. బిల్లులను గతంలో వ్యతిరేకించిన వారి ఆలోచనలు ఇప్పుడు మారొచ్చు. తెదేపా ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్లు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మహిళలకు మొదటినుంచి మా పార్టీ అండగా ఉంది. పునర్విభజనలో 2011 జనాభా లెక్కలైనా, తాజా జనాభా లెక్కలైనా మనకు నష్టం. ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే ఎవరికీ నష్టం ఉండదు" అని ముఖ్యమంత్రి తెలిపారు.

బక్కని నర్సింహులు వ్యాఖ్యలు సరికాదు: చంద్రబాబు

తెదేపా జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌ఛార్జులు, ముఖ్యనేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమావేశమయ్యారు. హైబ్రిడ్ మహానాడు విజయవంతమైందన్నారు. మహానాడు సందర్భంగా తెలంగాణ తెదేపా నేత బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తప్పుపట్టారు. తెలంగాణపై ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతీయకూడదని సూచించారు. తెలుగు జాతి ఒక్కటేనని చెప్పారు. తెదేపా పుట్టిందే తెలంగాణ గడ్డపై అని గుర్తుచేశారు. ఆ రాష్ట్రంలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉందన్నారు.ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాజ్యసభ స్థానాలకు అవకాశం కల్పించాలని పలువురు ఆశావహులు ఆయన్ను కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్‌రావు, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

- మొదటి పేజి తరువాయి

ప్రశంసించారు. సింగపూర్‌లో శనివారం జరిగిన 'షాంగ్రి-లా డైలాగ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆసియాలోనే అతిపెద్ద రక్షణ, భద్రతా వేదిక అయిన ఈ సదస్సులో హెగ్సెత్ మాట్లాడుతూ, భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరించుకుంటోందని అన్నారు. "ఉన్నత స్థాయి సైనిక కార్యకలాపాలను నిర్వహించేందుకు భారత్ భారీ పారిశ్రామిక, లాజిస్టిక్స్ సామర్థ్యాలను నిర్మించుకుంటోంది. దక్షిణాసియాలో, ప్రాంతీయ సమతుల్యతను కాపాడటంలో భారత్ ఒక కీలక శక్తి. శక్తివంతమైన భారత్ తన సొంత ప్రయోజనాల కోసం పనిచేయడంతో పాటు, ఈ ప్రాంతంలో బలాల సమతుల్యతను కాపాడాలనే మా ఉమ్మడి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.అమెరికా-భారత్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారాన్ని, ముఖ్యంగా సైనిక సామర్థ్యాలను పెంచేందుకు ఉద్దేశించిన సంయుక్త కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ఆందోళన వ్యక్తం చేసిన హెగ్సెత్, మిత్రదేశాలు భద్రతా బాధ్యతల్లో మరింత పాలుపంచుకోవాలని, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని దేశాలు తమ జీడీపీలో 3.5 శాతం రక్షణకు కేటాయించాలని ఆయన సూచించారు.

ఇరాన్ వంటి ఇతర అంతర్జాతీయ అంశాలపై దృష్టి సారించినప్పటికీ, ఇండో-పసిఫిక్ ప్రాంతంపై అమెరికాకు ఉన్న ప్రాధాన్యం తగ్గలేదని ఆయన స్పష్టం చేశారు. 2025లో భారత్-అమెరికా దేశాల మధ్య కుదిరిన పదేళ్ల రక్షణ ఒప్పందం పునాదిగా ఈ సహకారం మరింత బలపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రణయ్ ప్రకాశ్ విలాసాలు, నగదు కట్టల గుట్టు విప్పిన సిట్ ఛార్జిషీట్!

- మొదటి పేజి తరువాయి

కాకుండా, లూప్‌లో ఉన్న పలువురు ప్రభావవంతమైన వ్యక్తులతో కలిసి ఒక సిండికేట్‌గా పనిచేసినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది.ప్రణయ్ ప్రకాశ్ మద్యం అక్రమ సంపాదనతో ఎలాంటి విలాసవంతమైన జీవితాన్ని గడిపారనేది సిట్ ఛార్జిషీట్‌లో వివరంగా పేర్కొంది. వైసీపీ నేత చెవిరెడ్డితో కలిసి పలుమార్లు విదేశీ పర్యటనలు చేసినట్లు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కెసిరెడ్డితో కలిసి చార్టర్డ్ విమానాల్లో ప్రయాణిస్తూ, దేశ విదేశాల్లోని అత్యంత ఖరీదైన హోటళ్లలో బస చేస్తూ కోట్లాది రూపాయలు విలాసాలకు తగలేసినట్లు సిట్ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.ఈ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన మరో దిగ్భ్రాంతికరమైన అంశం ఏమిటంటే... మద్యం అక్రమ లావాదేవీల ద్వారా వసూలైన లెక్కల్లో లేని భారీ నగదును దాచడానికి నిందితులు ఒక ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) పలు నగరాల్లోని విలాసవంతమైన అపార్ట్‌మెంట్లను కేవలం నగదు దాచడానికే అద్దెకు తీసుకున్నారు. ఆ ఫ్లాట్లలోని రహస్య ప్రదేశాల్లో పెద్ద ఎత్తున నగదు కట్టలను భద్రపరిచినట్లు సిట్ ఆరోపించింది.

ఈ గుట్టు మొత్తాన్ని సిట్ అధికారులు పక్కా టెక్నికల్ ఆధారాలతో బట్టబయలు చేశారు. నిందితుల మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల నుంచి సేకరించిన డేటాను డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషణ చేయడం ద్వారా ఈ వాస్తవాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన ఫోటోలు, లొకేషన్ డేటా, వాట్సాప్ చాట్‌లను సమగ్రంగా క్రోడీకరించి ఏసీబీ కోర్టుకు సమర్పించారు.సిట్ దాఖలు చేసిన ఈ తాజా ఛార్జిషీట్ ఆధారంగా రాబోయే రోజుల్లో మరికొందరు కీలక నేతలకు, అధికారులకు నోటీసులు వచ్చే అవకాశం ఉందనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో గట్టిగా వినిపిస్తోంది.

## ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు

ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్‌ఆర్టీసీ ప్రైవేటీకరణ కాబోతోందంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రైవేటీకరణ వార్తల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంప్లాయీస్ యూనియన్ నిరసనలు చేపట్టింది. ఈ నిరసనల్లో వైసీపీ కూడా పాల్గొంది. మరోవైపు, ఈ ప్రచారంపై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్థికంగా నిలకడగా ఉందని, సంస్థకు రూ. 30 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా, ఆర్టీసీ ప్రయాణ ఛార్జీలను పెంచే ఉద్దేశం కూడా లేదని ప్రయాణికులకు తీపి కబురు చెప్పారు.సంస్థను మరింత ఆధునికీకరించేందుకు త్వరలోనే కొత్తగా 2,500 ఎలక్ట్రిక్, 500 సీఎన్జీ బస్సులను ప్రవేశపెట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి

వచ్చిన తర్వాత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు, కార్మికుల సమస్యలన్నింటినీ రెండేళ్లుగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న అవసరమైన ఉద్యోగాలను కూడా త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

## దేశరక్షణ కోసం 'ధర్మ హింస' అవసరమే

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దేశ భద్రత, అహింస, ధర్మరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. లక్నోలో నిర్వహించిన 'నౌసేన శౌర్య వాటిక' ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ... అహింస మానవాళికి పరమ ధర్మమే అయినప్పటికీ, దేశానికి లేదా సమాజానికి ఎవరైనా ముప్పుగా మారినప్పుడు కేవలం అహింసతోనే సమస్యలు పరిష్కారం కావని స్పష్టం చేశారు. దేశాన్ని, ధర్మాన్ని కాపాడే క్రమంలో అవసరమైతే బలప్రయోగం లేదా 'ధర్మ హింస' చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. బలహీనులను ప్రపంచం ఎప్పుడూ గౌరవించదని, భద్రతాపరంగా శక్తివంతమైన దేశాలతోనే ఇతర దేశాలు స్నేహాన్ని కోరుకుంటాయని యోగి పేర్కొన్నారు. శాంతిభద్రతలు సజావుగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతూ.. 2017కు ముందు యూపీలో మాఫియా ఆధిపత్యం, నేరాలు ఎక్కువగా ఉండేవని, బీజేపీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా మెరుగయ్యాయని గుర్తుచేశారు. దేశ సరిహద్దుల్లో అహర్నిశలు శ్రమిస్తూ భారతదేశాన్ని కాపాడుతున్న సైనికుల త్యాగాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సీఎం యోగి ఆదిత్యనాథ్ పిలుపునిచ్చారు.

## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్.. చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవుతున్న వ్యయం, ప్లాంట్ రోజువారీ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఎంత? అలాగే యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలు ఏంటి? అనే అంశాలను ప్లాంట్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరంగా వివరించారు.

ఈ పర్యటనలో కాకినాడలో నిర్మిస్తున్న జిందాల్ ప్లాంట్ ఆలస్యంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇంకా ఎందుకు వినియోగంలోకి రాలేదని ఆయన ప్రశ్నించగా... రాబోయే నవంబరు లోపు ఆ ప్లాంట్‌ను కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని జిందాల్ ప్రతినిధులు డిప్యూటీ సీఎంకు హామీ ఇచ్చారు.పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా.. ఇటువంటి విద్యుత్ ప్లాంట్ల వల్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం ఏ మేరకు పెరుగుతోంది, దాన్ని అదుపు

చేయడానికి తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటనే దానిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. దీనిపై జిందాల్ ప్రతినిధులు స్పందిస్తూ.. కాలుష్య నియంత్రణ మండలి ఏడాదికి నాలుగుసార్లు ప్లాంట్‌ను పరిశీలించి నివేదిక ఇస్తోందని ఉపముఖ్యమంత్రికి వివరించారు.

## జూన్ 3న సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం...

- మొదటి పేజి తరువాయి

మాట్లాడిన గురూజీ ఆరాధ్య, జూన్ 3 బుధవారం రోజు వృశ్చిక లగ్నంలో ప్రమాణ స్వీకారానికి శుభప్రదంగా ఉంటుందని తెలిపారు. వాస్తవానికి జూన్ 5వ తేదీని పరిశీలించినా, ఆ రోజు ఓ ముఖ్యమైన వ్యక్తి అందుబాటులో ఉండరన్న కారణంతో జూన్ 3ని ఖరారు చేసినట్లు ఆయన వివరించారు. శివకుమార్ జాతకానికి సంబంధించిన జ్యోతిష్యపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ బెంగళూరులోని అజ్జయ్య మఠాన్ని సందర్శించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను కలిసిన అనంతరం ఆయన స్వామీజీతో భేటీ అయినట్లు సమాచారం. మరోవైపు, కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా డీకే శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్ధరామయ్య సీఎల్పీ నేతగా (తదుపరి సీఎంగా) డీకేఎస్ పేరును ప్రతిపాదించగా, కాంగ్రెస్ సభ్యులు బలపరిచారు.

## ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు

- మొదటి పేజి తరువాయి

తీసుకున్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు.

## రాజస్థాన్‌లో భారీ ఇసుక తుపాను... పట్టపగలే చీకట్లు!

రాజస్థాన్‌లోని పలు జిల్లాలను శనివారం శక్తిమంతమైన ఇసుక తుపాను ముంచెత్తింది. దట్టమైన ధూళి మేఘాలు ఆకాశాన్ని కమ్మేయడంతో వాతావరణం ఒక్కసారిగా అంధకారంగా మారింది. ఇసుక తుపాను అనంతరం భారీ వర్షం కురిసింది. ఈ తుపాను ప్రభావం చురు జిల్లాపై అధికంగా కనిపించగా, బికనీర్, శ్రీ గంగానగర్ జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది. సుమారు 30 నిమిషాల పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ తుపాను బీభత్సం సృష్టించింది. ఈ గాలులకు ఇసుక భారీగా కొట్టుకొచ్చి రోడ్లు, నివాస ప్రాంతాలను కప్పేసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రహదారులపై కొన్ని అడుగుల మేర ఇసుక పేరుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తుపాను సమయంలో దారి కనిపించక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.ప్రస్తుతం కొనసాగుతున్న పశ్చిమ అలజడుల ప్రభావం వల్లే ఈ ప్రాంతంలో తరచూ ఉరుములు, వర్షాలతో కూడిన ఇసుక తుపానులు ఏర్పడుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుల వల్ల తీవ్రమైన ఎండల నుంచి కొంత ఉపశమనం లభించినప్పటికీ, రవాణా, విద్యుత్ సరఫరా వ్యవస్థలకు అంతరాయం కలుగుతోంది. శ్రీ గంగానగర్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటడం అక్కడి తీవ్ర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం గానీ, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం గానీ జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లోనూ బికనీర్, షెఖావతి ప్రాంతాల్లో ఇలాంటి వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

# జనసేన పార్టీ నుంచి బత్తుల సిద్ధార్థ మార్క్ సస్పెన్షన్


జనసేన JANASENA

తేదీ : 30.05.2026,
పాడేరు.

గూడెం మండలానికి చెందిన బత్తుల సిద్ధార్థ మార్క్‌కు జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉన్నప్పటికీ, గత కొన్ని నెలలుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం ఆయనపై నమోదైన పోలీసు కేసుల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయనను జనసేన పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నాం.

**ముఖ్య గమనిక :**
పార్టీ నుంచి తిరిగి అధికారిక లేఖ వచ్చే వరకూ బత్తుల సిద్ధార్థ మార్క్‌కి జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదు.
**కార్యక్రమాలకు నిషేధం :** ఆయన ఇకపై జనసేన పార్టీ నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకు హాజరుకాకూడదు.
**గమనించగలరు :** ఈ విషయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలంతా గమనించాల్సిందిగా మనవి చేస్తున్నాం.

డా. వంపూరు గంగులయ్య
జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్

ఇట్లు
జనసేన పార్టీ కార్యాలయం - పాడేరు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 30:** గూడెం కొత్తవీధి మండలానికి చెందిన బత్తుల సిద్ధార్థ్ మార్క్ ని జనసేన పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య తెలిపారు.పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నప్పటికీ గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, ఇటీవల పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పార్టీ నిబంధనల మేరకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై పార్టీ పేరు, జెండా, గుర్తులను అయన ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని సూచించారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## చీపురుపల్లిలో ఉత్సాహంగా ప్రారంభమైన సమ్మర్ కోచింగ్ క్యాంప్ -- ముఖ్య అతిథిగా కిమిడి రామ మల్లిక్ నాయుడు.



**చీపురుపల్లిపెన్ పవర్ మే 30:**చీపురుపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కిమిడి రామ మల్లిక్ నాయుడు శనివారం ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ కిమిడి రామ మల్లిక్ నాయుడు గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అద్భుతమైన క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. వేసవి సెలవులను వృధా చేయకుండా, విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడల్లో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం చీపురుపల్లి లావేరు రహదారిలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.అదేవిధంగా చీపురుపల్లి పట్టణంలోని రానున్న వేసవి దృశ్య త్రాగునీటి సమస్యలు లేకుండా, మురికి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందితో పాటు ఆయన సందర్శన జరిపి పలు సూచనలు చేశారు కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు , శిక్షకులు, విద్యార్థులు మరియు క్రీడా అభిమానులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి ముందస్తు ఏర్పాట్లు.



- జిల్లా వ్యాప్తంగా జూన్ 7 నుండి జూన్ 21 వరకు యోగోత్సవాలు నిర్వహణ.
- జూన్ 7న కొత్తపల్లి జలపాతం వద్ద, 8వ తేదీన మత్స్యగుండం వద్ద నిర్వహణ.
- జిల్లా కలెక్టర్ నిషాంతి. టి

**పాడేరు, పెన్ పవర్,మే 30:** అల్లూరి జిల్లాలో గత ఏడాది మాదిరి గానే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలనీ, అందుకు సంబంధించిన ప్రణాళికాబద్ధంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలనీ అధికారులను జిల్లా కలెక్టర్ నిషాంతి. టి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ లో జిల్లా అధికారులు, అల్లూరి జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో జూన్ 7 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ముందస్తుగా ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతం సమీపాన జూన్ 7వ తేదీన, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, జూన్ 8 వ తేదీన హుకుంపేట మండలం మత్స్యగుండంలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ సమక్షంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో జూన్ 7 నుండి జూన్ 21 వరకు యోగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, సమగ్ర శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, గురుకులం ఓఎస్డి సమన్వయంతో యోగా నిర్వహణ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లా యోగా నోడల్ అధికారిగా ఆయుష్ శాఖకు చెందిన డాక్టర్ మౌనిక శ్రీ వ్యవహరిస్తారన్నారు. పర్యాటక ప్రాంతాల్లో నిర్వహించే యోగా కార్యక్రమంలో 500 మందికి తక్కువ కాకుండా కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు యోగా కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. యోగ కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలలో మౌలిక వసతులు కార్పెట్లు, మ్యాట్లు యోగాసనాలు వేయడానికి సిద్ధం చేయాలన్నారు.

వేసవి, ఉక్కపోత దృష్ట్యా పాల్గొనే వారందరికీ తాగునీటి సదుపాయం, అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా అధికారులు అందరూ విధిగా కామన్ యోగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. స్కూల్, కాలేజ్ విద్యార్థులు, ఎన్ సిసి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరికీ యోగాపై అవగాహన కల్పించేలా రన్ ఫర్ యోగా, ర్యాలీలను నిర్వహించాలన్నారు.

జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, ప్రజాప్రతినిధులు , జిల్లా ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలన్నారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించుటకు, ప్రజల సమస్యలను పరిష్కరించుటకు మీడియా సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు మీడియా కీలక పాత్ర పోషించాలన్నారు. జిల్లాలో యోగా దినోత్సవం నిర్వహించుటకు అనువైన ప్రదేశాలను చూచించాలనీ,ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు విలువైన సలహాలు, సూచనలను అందించాలనీ, పత్రికలలో, డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లలో, సోషల్ మీడియాలో జిల్లా యోగా దినోత్సవానికి, పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచురణ కల్పించాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున జిల్లా మీడియా యంత్రంగానికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పిఒ ఆదిత్య వర్మ, జిల్లా ఇంచార్జ్ డిఆర్ఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణారావు, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమిళ, గురుకులం ఓఎస్ డి మూర్తి, సమాచార శాఖ ఇంచార్జ్ డిపిఆర్ఓ కె వెంకటరావు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ స్థాయి మహానాడుకు వచ్చిన స్పందన చూసి వైకాపా నాయకులు గుండెల్లో గుబులు

- మహిళల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయం
- జగన్మోహన్ రెడ్డి చేతిలో దగా పడిన నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడమే ఓటమి ప్రభుత్వ లక్ష్యం.
- గొడ్డలి పార్టీకి రాజకీయాల్లో కొనసాగే నైతిక హక్కు లేదు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు: పల్లా



**గాజువాక: పెన్ పవర్,మే30**
పారిశ్రామిక ప్రాంతం గాజువాక పరిధి 12 క్లస్టర్ స్థాయిలో మహానాడుని అద్భుతంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో గాజువాక గౌరవం పెంచిన గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల్ని పార్టీ కార్యాలయంలో నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సమన్వయ కమిటీ సమావేశం లో అభినందించారు.

ఈ రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి మరి సంక్షేమ కొరకు అనేక తీర్మానాలు జరిగాయని.. భవిష్యత్తులో వైకాపా నాయకులకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలు చూసి నిద్ర కూడా పట్టదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బోండా జగన్, రాజన్న రామారావు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి సర్వసుదనంతలక్ష్మి, రాష్ట్ర డైరెక్టర్లు మల్లి పెంట్రాజు, గుర్రం నూకరాజు, తమ్మిన విజయ్ కుమార్,కనకమాలక్ష్మి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ కాకి స్వరూప రాణి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి. గాజువాక నియోజకవర్గ జోనల్ పరిశీలికుడు పులి వెంకటరమణారెడ్డి వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ పరిశీలికులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాథం



**కూర్మన్నపాలెం: పెన్ పవర్,మే30:**క్రీడాలతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారానికి మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాథం అన్నారు.గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు వేసవి శిబిరం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్లకు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉంచాలని ఒక మంచి ఆలోచనలో భాగంగా ఈ వేసవి శిబిరం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి, వారికి పౌష్టికాహారం కూడా అందిస్తుందని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన వారికి ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, వర్రే రాంబాబు, ఆనంద్ కుమార్, కడుపుట్ల శ్రీను, గణేష్, కోచ్ వెంకట్ పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడివాడలో బారసాల వేడుకలో పాల్గొన్న సిరమ్మ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30 :** భోగాపురం మండలం గుడివాడ గ్రామానికి చెం దిన గుర్రపు రవి, అంజలి దంపతుల కుమార్తె బారసాల కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్, వైఎస్సా ర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిర మ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పా ల్గొన్న సిరమ్మ, చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా కుటుంబ సభ్యులు ఆమెకు ఘన స్వాగ తం పలికారు.
ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.



## సమస్యల పరిష్కారం కోసం పాత్రికేయులు చూపుతున్న చొరవ అభినందనీయం.

**అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి.**

**చింతపల్లి పెన్ పవర్ మే 30.**సమస్యల వెలికితీత, పరిష్కార మార్గం చూపే విషయంలో పాత్రికేయులు చూపుతున్న చొరవ అభినందనీయమని అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి అన్నారు. అల్లూరి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, ఇతర పాత్రికేయులతో శనివారం ఆమె తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాలలో నెలకొన్న సమస్యలపై పాత్రికేయులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జూన్ ఇరవై ఒకటవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యోగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అల్లూరి జిల్లాలో ఒకే చోట 500 మందికి పైగా యోగాలో పాల్గొనే విధంగా కార్యక్రమ రూపకల్పనకు అనువైన పర్యాటక ప్రదేశాలపై పాత్రికేయుల అభిప్రాయా లను ఆమె అడిగి తెలుసుకున్నారు.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సమస్యలు వెలుగులోకి తీసుకు వస్తుండడం పై ఆమె సానుకూలంగా స్పందించారు. అదే క్రమంలో జిల్లా పరిధిలోని అన్ని మండలాలలో నెలకొని ఉన్న ముఖ్యమైన సమస్య లను తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంతి ని అక్రిడేషన్ కమిటీ సభ్యులు, అల్లూరి జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన పాత్రికేయులు వేర్వేరుగా దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా చింతపల్లి పాత్రికేయులు, అల్లూరి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు షేక్ ఖాసీం వల్లి, దేశెట్టి సత్యనారాయణ (సతీష్) లు సహచర పాత్రికేయులు పెయ్యల శ్రీనివాసరావు, టీ వరప్రసాద్ లతో కలసి పుష్ప గుచ్చాలు అందించి దుస్సా లువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కార్యాలయ అధికారులు వెంకటరావు, సంధ్య లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జూన్ 1న పాడేరులో వైసీపీ యువజన విభాగం భారీ నిరసన ర్యాలీ

✹ వైఎస్సార్సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 30**:రాష్ట్రంలో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియను కూటమి ప్రభుత్వం దగా డీఎస్సీగా మార్చిందని అందుకు నిరసనగా జూన్ 1న పాడేరులో నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీ, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ యువజన విభాగం పాడేరు నియోజకవర్గ అధ్యక్షుడు లమ్మసింగి రమేష్ పిలుపునిచ్చారు.అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గబ్బాడి శేఖర్ పిలుపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల్లో భారీ ఎత్తున అవకతవకలు, కుంభకోణాలు జరిగాయని ఆరోపిస్తూ హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థతో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో జూన్ 1న ఉదయం పాడేరు వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొంటారని తెలిపారు.పాడేరు, అరకు నియోజకవర్గాల పరిధిలోని మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువత హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు రమేష్ పేర్కొన్నారు.

# రేవల్లపాలెం ప్రజల కల సాకారం.

### 80 అడుగుల రోడ్డు పనులు ప్రారంభం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30 :** జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని మధురవాడ నుంచి రేవల్లపాలెం వెళ్లే 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. గత 12 సంవత్సరాలుగా వివిధ కార ణాలతో నిలిచిపోయిన ఈ రోడ్డు పనులను భీ మిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. దీంతో రేవల్లపాలెం గ్రామ ప్రజల దశాబ్దకాల నిరీక్షణకు తెరపడింది.రేవల్లపాలెం గ్రామంలో రోడ్డు విస్తరణకు సంబంధించి మొత్తం 32 మంది లబ్ధిదారులకు జీవీఎంసీ టౌన్ ప్లానిం గ్ విభాగం టీడీఆర్‌లు (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్ మెంట్ రైట్స్) అందజేయాల్సి ఉంది. అయితే జీవీఎంసీ టౌన్ ప్లానింగ్, సర్వే విభాగాల నిర్ల క్ష్యం కారణంగా ఆరు టీడీఆర్‌లు సుదీర్ఘకాలం గా పెండింగ్‌లో ఉండిపోయాయి. ఆరు నెలల క్రితం వాటిలో మూడు సమస్యలు పరిష్కారమై నప్పటికీ, మిగిలిన ముగ్గురు లబ్ధిదారులు నాగోతి ఎల్లారావు, నాగోతి వెంకటరావు, దేవర తాతబాబులకు టీడీఆర్‌లు అందకపోవడంతో రోడ్డు పనులు పూర్తిగా నిలిచిపోయాయి.రోడ్డు నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో రేవల్లపాలెం మీదుగా ప్రయాణించే వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. అధ్వాన్నంగా మారిన రహదారి కారణంగా గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా నరకయాత న అనుభవించారు.ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని పెండింగ్‌లో ఉన్న మిగిలిన మూడు టీడీఆర్ సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరిస్తానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఎమ్మె ల్యే జోక్యంతో శనివారం రేవల్లపాలెం గ్రామంలో 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పను లు తిరిగి ప్రారంభమయ్యాయి.రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోతి వెంకటరావు, పోతిన శ్రీను, వాండ్రాసి వెంకటి, పిల్లా అప్పలరాజు, వాం డ్రాసి శ్రీను, 6వ వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ (కేవీఆర్), నోడగల జానకిరామ్, వాండ్రాసి అప్పలనాయుడు, రెడ్డి సత్యనారాయ ణ, నమ్మి రమణ, నాగోతి వెంకట సత్యనారాయణ, కానూరి అచ్యుతరావు, నోడగల అప్పారావు, బోయి శ్రీనివాస్, రమాదేవి, సీహెచ్ సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.



# మహా గ్రామసభ నిర్వహించిన ఆదివాసి మిత్ర సంస్థ.




ప్రభుత్వ పథకాలను ఏ విధంగా పొందాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమం.

**హుకుంపేట పెన్ పవర్ మే 30.** అల్లూరి జిల్లా గబ్బంగి రిసోర్స్ సెంటర్లో ఆదివాసి మహాసభ ఆధ్వర్యంలో గ్రామ మిత్రులకు మరియు మహాసభ బోర్డు సభ్యులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సంస్థ సీఈవో మన్మధరావు గారు మాట్లాడుతూ... పెదబయలు ,హుకుంపేట పాడేరు మండలంలోని 90 గ్రామాల్లో ఆదివాసి మహా సభ గ్రామ మిత్రులను నియమించడం జరిగింది. గ్రామ మిత్రులకు మా ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి గ్రామ , వ్యక్తి గత అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు కొరకు పాటు పడాలని తెలపటం జరిగింది. గ్రామాల్లో గ్రామ మిత్ర, విధులు బాధ్యతలు తెలియజేయడం జరిగింది. రిసోర్స్ పర్సన్ మోహన్. మాట్లాడుతూ సంబంధిత అధికారులకు పిర్యాదు ఆన్లైన్ ద్వారా గ్రీవెన్స్ ఎలా నమోదు చేయాలో ప్రాక్టికల్ ద్వారా వివరించారు. అన్నీ ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదివాసి మహాసభ కోఆర్డినేటర్స్ ధనలక్ష్మి, మత్స్యరాజు, వెంకటలక్ష్మి, రమేషు, సిబ్బంది రేఖ, మూర్తి బాబు, ధర్మారావు, భీముడు, బొంజునాయుడు, లక్ష్మి, కొండమ్మ బాల సరస్వతి, మరియు వివిధ మండలాల నుంచి గ్రామ మిత్రులు పాల్గొన్నారు

# సామాజిక సేవకు గుర్తింపుగా దుమంతి సత్యనారాయణకు ఘన సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 30:**జన్ జాతీయ గరిమా ఉత్సవ్--2026 కార్యక్రమంలో భాగంగా గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న దుమంతి సత్యనారాయణ (రెవెన్యూ ఉద్యోగి)కు శుక్రవారం విశాఖపట్నంలోని ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (టీసీఆర్ ఊ టీఎం) ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాణి మందా చేతుల మీదుగా ఆయనకు మోమెంటో అందజేసి సత్కరించారు.రాష్ట్ర నలుమూలల గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న 20 మంది గిరిజన సేవకులను ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న దుమంతి సత్యనారాయణ ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో మూడు, జాతీయ స్థాయిలో నాలుగు అవార్డులు అందుకుని విశేష గుర్తింపు పొందారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులు పాల్గొని సన్మాన గ్రహీతలను అభినందించారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై జూన్ 2న వైఎస్సార్‌సీపీ అవగాహన సదస్సు



స్టాఫ్ రిపోర్టర్, పాడేరు,పెన్ పవర్, మే 30:పాడేరు శాసన సభ్యులు,అల్లూరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో బూత్ స్థాయి ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.ఈ సమావేశం జూన్ 2వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు పాడేరు కేంద్రంలోని “కాఫీ హౌస్”లో జరగనుంది. కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు హాజరుకానున్నారు.కావున బూత్ స్థాయి ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

# నందిగాం గ్రంథాలయంలో ఇండోర్ గేమ్స్

**టెక్కలి, పెన్ పవర్ మే 30 :** నందిగాం మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు శనివారం ఇండోర్ గేమ్ లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు సీనియర్స్ జూనియర్స్ విభాగాలుగా విభజించి నిర్వహించమని గ్రంథాలయ అధికారి ఎస్. ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ పోటీల్లో 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను పాఠకులు తిలకించారు.



# మెగా డీ.ఎస్సీ పారదర్శకంగా నిర్వహిస్తే విమర్శించడం తగదు.



**టెక్కలి, పెన్ పవర్ మే 30 :** వైసీపీ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వారు, నేడు పారదర్శకంగా ఉద్యోగాలు భర్తీ చేసిన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు మండిపడ్డారు. కోటబొమ్మాళి మండల కేంద్రంలో శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని చేపట్టి, వేలాది మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని ఆయన తెలిపారు. ఏనాడు ఉద్యోగాల గురించి పట్టించుకోని వైసీపీ నేతలు, నేడు మెగా డీఎస్సీపై అవాస్తవ ఆరోపణలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేశామని, నిరుద్యోగులు ఈ అపోహలను, అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ ను అంచలంచలుగా, ఎన్ని అవంతరాలు అవాంతరాలు ఎదురొచ్చిన అధిగమించి నెరవేర్చడం ఆశామాషి కాదని ఆయన అన్నారు. జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలి తప్ప లేని తప్పులను ఎత్తిచూపడం సరికాదని గోవిందరాజులు హితవు పలికారు.

# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**టెక్కలి, పెన్ పవర్ మే 30 :** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయిన రమేష్, టి.డి.పి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్య శ్రీనివాస్ అన్నారు. కోటబొమ్మాళి మండల కేంద్ర పరిధిలో గల - హడ్కోకాలనీలో శనివారం ఇంటింటి త్రాగునీరు కొళాయిలను వారు ప్రారంభించారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైన సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. సమస్యను పంచాయతీ ప్రత్యేక అధికారుల దృష్టిలో పెట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పంచాయతీ సిబ్బంది ప్రతిరోజు దీనిపై దృష్టి సారించి సమస్య ఏర్పడితే అక్కడకక్కడే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు త్రాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దని, వేసవిని అధిగమించాలని వారు సూచించారు. త్వరలోనే ఇంటింటికి కులాయి ద్వారా త్రాగునీటి సౌకర్యం కల్పించనున్నామని, దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. త్వరలోనే నియోజకవర్గ మొత్తానికి ఇంటింటికి త్రాగునీటి కొళాయి ఏర్పాటు చేయనున్నారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీ.ఏ.సీ.ఎస్ డైరెక్టర్ ఎస్. రాంకుమార్, కొత్తమ్మతల్లి పాలక మండలి అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కోరాడ పెద్ద గోవింద్, టి. కృష్ణారావు, దేవాది కృష్ణారావు, దేవాది సింహాద్రమ్మ, బి. పాశీదురంగరావు, గోపి, పంచాయతీ కార్యదర్శి చింతాడ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన చేపల వ్యర్థాలు.. దుర్వాసనతో ఇబ్బందులు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే30**:మండలంలోని ఆర్.వి. నగర్ జీకే వీధి మధ్య ప్రధాన రహదారి మార్గంలో రోడ్డు పక్కన విచ్చలవిడిగా చెత్తాచెదారం, చేపల వ్యర్థాలు పారబోస్తుండటంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసనతో నిండిపోయింది. నిత్యం వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారి ప్రస్తుతం కాలుష్యానికి కేంద్రంగా మారింది.ఇదే మార్గంలో మండల కేంద్రానికి మండలాధికారులు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రోడ్డు పక్కన పడేస్తున్న కుళ్లిన చేపల వ్యర్థాల కారణంగా ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండ తీవ్రతకు వ్యర్థాలు మరింత కుళ్లిపోవడంతో ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పంచాయతీ అధికారులు, స్థానిక సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తక్షణమే స్పందించాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు. రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఇకపై అక్కడ చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే వ్యర్థాలు పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకుని జరిమానాలు విధించాలని కోరుతున్నారు.

# గంజాయి వ్యవహారంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వైసీపీ నేతలు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మే 30:** అక్రమంగా 170 కిలోల గంజాయి తరలిస్తూ గూడెం పాతవీధి సమీపంలో పట్టుబడ్డ వ్యక్తి జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడేనని పేర్కొంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. శనివారం జీకే వీధిలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు.గంజాయి అక్రమ రవాణా కేసులో పట్టుబడ్డ బత్తుల సిద్దార్థ్ మార్క్‌తో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని జనసేన నాయకులు ప్రకటించడం విచిత్రంగా ఉందని వైసీపీ నేతలు విమర్శించారు. గతంలో వైసీపీ నాయకులపై ఆరోపణలు చేసిన కూటమి నాయకులు ఇప్పుడు ఈ ఘటనపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో “ఆపరేషన్ పరివర్తన్” పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి గంజాయి సాగును అరికట్టడంతో పాటు గిరిజన రైతులను ఉద్యాన పంటలు, కాఫీ, మిరియాలు, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో తదితర పంటల సాగు వైపు ప్రోత్సహించామని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు పెరగడంతో పాటు విద్యార్థుల్లో గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతోందని ఆరోపించారు.ఈ సమావేశంలో జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్,మండలం వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి వైసిపి సోషల్ మీడియా కార్యదర్శిగా సాయిరామ్‌కు బాధ్యతలు

**పెందుర్తి, పెన్ పవర్, మే 30 :** అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కార్యదర్శిగా నియమితులైన పిళ్ళ సాయి సీతారామ్ పాత్రుడు (సాయిరామ్)ను పార్టీ నాయకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ను సాయిరామ్ సీనియర్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా సోషల్ మీడియా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన సాయిరామ్, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు మరియు ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ, యువ నాయకులకు పార్టీ తగిన ప్రాధాన్యత ఇస్తోందని, సోషల్ మీడియా విభాగం పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సాయిరామ్‌కు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జడ్పీటీసీ ఉప్పిలి కనకరాజు, నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు అవగడ్డ శ్రీనివాస్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఈసారపు గోవింద్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు నాగేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్, కిషోర్ పాత్రుడు, ప్రశాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొని సాయిరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి ఈ నియామకం దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.



02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# హమాలీల ఆరోపణలు అవాస్తవం లంకెల లక్ష్మినరసింహ దొర



**జి.మాడుగుల. పెన్ పవర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల ఎంఎల్ఎస్ పాయింట్‌లో పనిచేస్తున్న హమాలీలు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని సివిల్ సప్లై డీఈఓ లంకెల లక్ష్మీనరసింహదొర తెలిపారు. జీసీసీ నుంచి సివిల్ సప్లై హమాలీలుగా మారిన కార్మికులకు ఎస్ఎస్ఆర్ ప్రకారం బిల్లులు చెల్లించలేదని, రిజిస్ట్రేషన్ చేయలేదని వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. ప్రస్తుతం అన్ని ప్రక్రియలు ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్నాయని, రిజిస్ట్రేషన్ కోసం ప్రతి హమాలి ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ఫోటోలు, కుటుంబ సభ్యుల వివరాలు స్కానింగ్ చేసి అప్లోడ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. అయితే ఇప్పటి వరకు హమాలీలు పూర్తి పత్రాలు సమర్పించలేదని తెలిపారు. అవసరమైన పత్రాలు అందజేస్తే వెంటనే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామని చెప్పారు. బిల్లులు కూడా ప్రభుత్వ విధానాల ప్రకారమే ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయని, ఇందులో తన వ్యక్తిగత నిర్ణయాలకు అవకాశం లేదన్నారు. అధికారుల ఆదేశాల మేరకే విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్, సేల్స్‌మెన్‌లతో కలిసి అక్రమాలు చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని స్పష్టం చేశారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు అవగాహన సమావేశం



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మే 30:** జూన్ 4వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మండలంలోని 56 పోలింగ్ కేంద్రాలకు చెందిన బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్, నిర్వహించాల్సిన కార్యకలాపాలను అధికారులకు వివరించారు. పరిశుభ్రమైన, తప్పులులేని ఓటరు జాబితా తయారీ కోసం ప్రతి బీఎల్‌వో బాధ్యతాయుతంగా పనిచేయాలని గూడెంకొత్తవీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు ఆదేశించారు.

# సింహాచలం భక్తుల సౌకర్యాలే లక్ష్యం





- నూతన శౌచాలయ సముదాయం ప్రారంభం
- క్షేత్రస్థాయి సమస్యలకు వెంటనే పరిష్కారం
- అన్నప్రసాద నాణ్యత పరిశీలించిన ఈఓ జల్లేపల్లి వెంకట్రావు
- భక్తులతో నేరుగా ముచ్చటించి అభిప్రాయాల సేకరణ

**సింహాచలం, పెన్ పవర్, మే 30 :** శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి భక్తుల సౌకర్యాల మెరుగుదల దిశగా మరో కీలక అడుగు పడింది. ఆలయానికి రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, నిత్య అన్నప్రసాద భవనం సమీపంలో నూతనంగా నిర్మించిన శౌచాలయ సముదాయాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈఓ) జల్లేపల్లి వెంకట్రావు శనివారం ప్రారంభించారు. ఇటీవల అన్నప్రసాద భవనాన్ని సందర్శించిన సందర్భంగా భక్తులకు శౌచాలయ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని ఈఓ స్వయంగా గమనించారు. భక్తుల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకున్న ఆయన వెంటనే స్పందించి, ఇంజినీరింగ్ విభాగానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి భక్తులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు ఇంజినీరింగ్ అధికారులు వేగంగా స్పందించి నిర్మాణ పనులను పూర్తి చేసి నూతన శౌచాలయ సముదాయాన్ని వినియోగంలోకి తీసుకువచ్చారు.

**భక్తులతో ముఖాముఖి..**

నూతన శౌచాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఈఓ జల్లేపల్లి వెంకట్రావు నిత్య అన్నప్రసాద భవనాన్ని సందర్శించారు. అక్కడ భోజనం చేస్తున్న భక్తులతో నేరుగా మాట్లాడి దర్శన ఏర్పాట్లు, దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలు, అన్నప్రసాద నాణ్యతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేయడంతో ఈఓ ఆనందం వ్యక్తం చేశారు.

**అన్నప్రసాద నాణ్యతపై ప్రత్యేక దృష్టి..**

అన్నదానం కార్యక్రమం సింహాచలం దేవస్థానంలో అత్యంత ముఖ్యమైన సేవల్లో ఒకటి కావడంతో, భక్తులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను ఈఓ స్వయంగా పరిశీలించారు. బియ్యం, కూరగాయలు, సాంబారు, పెరుగు తదితర పదార్థాలను తనిఖీ చేసి, పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. భక్తులకు రుచికరమైన, నాణ్యమైన, ఆరోగ్యకరమైన అన్నప్రసాదం అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

**ఎండల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు..**

శనివారం సెలవుదినం కావడంతో ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఈఓ కేశఖండనశాలను కూడా సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు అందిస్తున్న మజ్జిగ, చల్లని తాగునీటి సదుపాయాలపై ఆరా తీశారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిరంతరాయంగా సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**రద్దీ నియంత్రణకు ప్రత్యేక పర్యవేక్షణ..**

భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో దర్శన వ్యవస్థలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. క్యూలైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితులు రాకుండా, త్వరితగతిన దర్శనాలు పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేశారు. రద్దీ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శన అనుభవం కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

**భక్తుల సంక్షేమమే ధ్యేయం..**

ఈ సందర్భంగా ఈఓ జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ, భక్తుల అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం దేవస్థానం ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించేందుకు సింహాచలం దేవస్థానం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా భక్తుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

భక్తుల సమస్యలను స్వయంగా గుర్తించి వాటికి వెంటనే పరిష్కారాలు చూపడం ద్వారా సింహాచలం దేవస్థానం సేవాభావాన్ని మరోసారి చాటుకుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# జీవీఎంసీ కార్యాలయమా..? విశ్రాంతి గృహమా..?

**ప్రజల ఫైళ్లు పెండింగ్‌లో.. టౌన్ ప్లానింగ్ ఉద్యోగి గాఢ నిద్ర!**

**పెందుర్తి, పెన్ పవర్, మే 30 :** ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత. కానీ కొందరు అధికారులు, ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం దెబ్బతింటోంది. తాజాగా జీవీఎంసీ పెందుర్తి జోనల్ కార్యాలయంలో చోటుచేసుకున్న ఘటన దీనికి నిదర్శనంగా నిలిచింది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతుంటే, టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఓ ఉద్యోగి విధి నిర్వహణ సమయంలోనే కార్యాలయంలో గాఢ నిద్రలో మునిగిపోయిన దృశ్యాలు తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రజాధనంతో జీతాలు పొందుతున్న ఉద్యోగులు బాధ్యతలను విస్మరించి ఇలాంటి వ్యవహారశైలిని ప్రదర్శించడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెందుర్తి జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతుల ఉల్లంఘనలు, భవనాల వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో అనేక ఫైళ్లు పెండింగ్‌లో ఉండగా, వాటి పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన సిబ్బంది కార్యాలయ సమయాల్లోనే నిద్రలో కనిపించడం పరిపాలనా వైఫల్యానికి అద్దం పడుతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయానికి ఆలస్యంగా వస్తే జరిమానాలు, నిబంధనలు గుర్తుకు వస్తాయి. కానీ విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే ఉద్యోగులపై మాత్రం చర్యలు ఎందుకు ఉండవన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే కార్యాలయాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని స్థానికులు అంటున్నారు. కార్యాలయంలో జరుగుతున్న ఇలాంటి ఘటనలు ఉన్నతాధికారులకు తెలియకుండా జరిగే అవకాశం లేదని ఉద్యోగ వర్గాలే చెబుతున్నాయి. అయినప్పటికీ చర్యలు లేకపోవడం వల్ల నిర్లక్ష్యానికి ప్రోత్సాహం లభిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు పేరుకుపోతున్నా, కార్యాలయ క్రమశిక్షణ గాలికొదిలేయబడిందనే అభిప్రాయం బలపడుతోంది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలి. టౌన్ ప్లానింగ్ విభాగంలో పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి. ప్రజలకు సమయపాలనతో సేవలు అందేలా బాధ్యులపై జవాబుదారీతనం విధించాలి. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజాసేవ కోసం ఏర్పాటు చేసినవి. వాటిని విశ్రాంతి కేంద్రాలుగా మార్చే వారికి బాధ్యతను గుర్తు చేసే సమయం ఆసన్నమైందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# జలపాతాల వద్దకు విద్యార్థులు పంపరాదు.సీఐ లక్ష్మణరావు సూచన



**జి.మాడుగుల. పెన్ పవర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు, చిన్నపిల్లలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జి.మాడుగుల సీఐ లక్ష్మణరావు సూచించారు. శనివారం కొత్తపల్లి జలపాతం వద్దకు వచ్చిన పర్యాటకులకు, ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేసవి సెలవులను సరదాగా గడపాలని జలపాతాలు, గెడ్డలు, ప్రమాదకర నీటి ప్రాంతాలకు పిల్లలను పంపరాదన్నారు. గెడ్డలు, లోతైన నీటి ప్రాంతాల్లో ఈతకు వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జలపాతాల వద్ద ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పర్యాటకులు అప్రమత్తంగా ఉండి భద్రతా సూచనలు పాటించాలని కోరారు. ఇప్పటికే గుర్తింపు లేని జలపాతాలను మూసివేసినట్లు అక్కడ ప్రమాదకర హెచ్చరిక బోర్డులు పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయిరాం పడాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో విద్యార్థి మృతి



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మే 30:** మండలంలోని రింతాడ పంచాయతీ సచివాలయం--2 పరిధిలోని ఏబులం కుమ్మరవీధి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి మలేరియా, టైఫాయిడ్ వ్యాధులతో మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన వంతల అర్జున్, రొయ్యల దంపతుల కుమారుడు సతీష్ (16) గత రెండు వారాలుగా మలేరియా, టైఫాయిడ్‌తో బాధపడుతూన్నాడు. ఆయనకు చికిత్స నిమిత్తం విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన సతీష్ కళాశాలలో అడుగుపెట్టేలోపే మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపంలో ఆవిర్భావ దినోత్సవం.
- సిఐటియు ఎర్ర జెండా ఆవిష్కరణ.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్ రావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే30.** మండల కేంద్రంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్ రావు ఆధ్వర్యంలో 53 వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించరు. ముందుగా సిఐటియు నేత కె శంకర్ రావు సిఐటియు ఎర్ర జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం శంకర్ రావు మాట్లాడుతూ.. సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం గొప్ప విషయమని, సిఐటియు దేశ నలుమూలల విశేషమైన చరిత్ర ఉందన్నారు. ఐక్యపోరాటాల ద్వారా కార్మిక హక్కులను అనేక విజయాలను సాధించిన చరిత్ర సిఐటియు ఉందన్నారు. శ్రమజీవులు హక్కులు కోసం సమానత్వం కోసం సామ్యవాద సమాజం కోసం సిఐటియు నిత్యం ముందు ఉండి పనిచేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపు నిచ్చారు. 53వ ఆవిర్భావ దినోత్సవం భవిష్యత్ కార్మిక హక్కుల కోసం మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె త్రినాథ్, పి సత్యనారాయణ, కె నర్సయ, ఎంఎం శ్రీను, జీనబందు తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాల కొట్లాట -- ఎనిమిది మందిపై కేసు నమోదు.

**టెక్కలి, పెన్ పవర్ మే 30** : కోటబొమ్మాళి మండలం కిష్టిపురం గ్రామానికి చెందిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. పాత కక్షలు, భూ వివాదం కారణంగా వాగ్వివాదం మొదలై శనివారం రాత్రి ఇరువర్గాల మధ్య కొట్లాటకు దారితీసింది
ఈ కొట్లాటలో ఇరు వర్గాలకు గాయాలు కావడంతో పరస్పరం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక వర్గానికి చెందిన బమ్మిడి చిన్నారావు ,బమ్మిడి చంద్రమోహన్ ,బమ్మిడి కళావతి ,బమ్మిడి చిన్నమ్మడు లపై, అలాగే రెండో వర్గానికి చెందిన బొమ్మాళి లతమ్మ , గొంటి రామారావు, గొంటి చిరంజీవి, గొంటి ఎర్రమ్మ లపై ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి గాయపడ్డ వారిని స్థానిక సామాజిక ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సత్యాజీ మా బడా సాబ్

విశాఖ విమానాశ్రయంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఆప్యాయ పలకరింపు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30 :** కేంద్ర వస్త్ర, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్‌ను విశాఖపట్నం విమానాశ్రయం లో ఆప్యాయంగా పలకరించారు. "సత్యాజీ మా బడా సాబ్", "సత్యాజీ మా నాయకుడు" అం టూ ఆయనతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.గతంలో ఇద్దరూ కలిసి పనిచేసిన రోజుల జ్ఞాపకాలను పంచుకున్న కేంద్ర మంత్రి, సత్యకుమార్ యాదవ్ పట్ల తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కొద్దిసేపు పరస్పరం చర్చలు జరిపారు.
ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, దేశంలో మంజూరైన ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గానికి కేటాయించినందుకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధి, నేత న్నల సంక్షేమం, జౌళి రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించా రు.అనంతరం భారతీయ జనతా పార్టీ జాతీయ సహ ప్రధాన కార్యదర్శి సంస్థాగత వ్యవహారాలు శివప్రకాశ్‌ను కూడా మంత్రి సత్యకుమార్ యాద వ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు అం శాలపై మాట్లాడారు. విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఈ భేటీ రాజకీయ, అభివృద్ధి వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

## అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా విశాఖ రూపాంతరం

కైలాసగిరి,జూ పార్క్,కంభాలకొండ సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30 :**ప్రకృతి అందాలకు నిలయమైన విశాఖపట్నంను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాచరణ చేపట్టింది. ఈ మేరకు పర్యాటక రంగ అభివృ ద్ధికి సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమి షనర్ ఎన్. తేజ్ భరత్, ఐఏఎస్ వెల్లడించారు.
శనివారం బెంగళూరుకు చెందిన ఇంటిగ్రేటెడ్ డిజైన్ సంస్థ ప్రతినిధులతో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలోని కైలాసగిరి, ఇందిరా గాంధీ జూ పార్క్, కంభాల కొండ తదితర ప్రాంతాలను పరస్పరం అనుసం ధానం చేస్తూ, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఆధునిక పర్యాటక ఆకర్షణలతో అభివృద్ధి చేయాలని సూచించారు.దేశ, విదే శాల నుంచి వచ్చే పర్యాటకులను ఆకట్టుకునే విధంగా వినూత్న సదుపాయాలు, వినోదాత్మక కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కైలాసగిరి, జూ పా ర్క్, కంభాలకొండ ప్రాంతాల్లోని వన్యప్రాణుల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాల తరహాలో నైట్ సఫారీ వంటి ప్రత్యేక ఆకర్షణలను కూడా అభివృద్ధి ప్రణాళిక లో భాగం చేయాలని సూచించారు. విశాఖలోని ప్రత్యేక భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచు కుని సమగ్ర అభివృద్ధి నివేదికను రూపొందిం చాలని ఇంటిగ్రేటెడ్ డిజైన్ సంస్థ ప్రతినిధులకు తెలిపారు.ఇంజినీరింగ్ విభాగ అధికారులతో సమన్వయం చేసుకుని పూర్తి స్థాయి ప్రాజెక్టు నివేదికను ఆగస్టు నెలాఖరులోగా సిద్ధం చేయా లని కమిషనర్ ఆదేశించారు.
ఈ సందర్భంగా సింగపూర్‌కు చెందిన మాందా య్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఇంటిగ్రేటెడ్ డిజైన్ సంస్థ ప్రతినిధులు మోహ నరావు, రాహుల్ పాల్ తదితరులు నిర్వహిం చిన సర్వే వివరాలు, అభివృద్ధి అవకాశాలపై రూపొందించిన నివేదికను కమిషనర్‌కు అందజేశారు.
ఈ సమావేశంలో వీఎంఆర్డీఏ ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ ఎన్. రాం బాబు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ శిరీష తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ సర్వేలో అప్రమత్తంగా ఉండాలి వాసుపల్లి గణేష్ కుమార్



దక్షిణ నియోజకవర్గ బూత్ ఏజెంట్లకు వైసీపీ శిక్షణా కార్యక్రమం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30 :** ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతు న్న పరిణామాలపై ప్రతి బూత్ స్థాయి నాయకు డు, బూత్ లెవల్ ఏజెంట్ అప్రమత్తంగా వ్యవ హరించాలని దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణే ష్ కుమార్ పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని సూచిం చారు.శనివారం జగదాంబ జంక్షన్‌లోని రమేష్ కన్వెన్షన్ హాల్లో 29వ వార్డు ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గ బూత్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు అధ్యక్షుడు పీతల వాసు అధ్యక్షత వహిం చగా, వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోఆ ర్డినేషన్ హర్షారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి శ్రీను, రాష్ట్ర క్రిస్టియ న్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బీఎల్ఏలకు ఓటరు జాబి తా సవరణ, ఓటరు ధృవీకరణ ప్రక్రియ, ఎస్ ఐఆర్ కార్యక్రమం లక్ష్యాలు, విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. రాబోయే ఎన్ని కలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్ స్థాయి కార్యకర్త పూర్తి సమాచారం కలిగి ఉండాలని నాయకులు సూచించారు.వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, దేశంలోని కొన్ని రా ష్ట్రాల్లో ఎస్ఐఆర్ పేరుతో పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు తొలగించబడిన ఉదాహరణలు ఉన్నాయ ని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీకి చెందిన బీఎల్ఏలు, పార్టీ శ్రేణులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంద న్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి అవకతవక లు చోటుచేసుకోకుండా పర్యవేక్షించాలని సూచించారు.దక్షిణ నియోజకవర్గానికి సంబం ధించిన బీఎల్ఏ ఫారాలు ఇప్పటికే సిద్ధం చేశా మని, ప్రతి ఓటరును సంప్రదిస్తూ వారి వివరాల ను ధృవీకరించాలని ఆయన తెలిపారు. పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొంటూ, ప్రజలతో నిరంతర సంబం ధాలు కొనసాగించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, తోట పద్మావతి, పత్తిరపల్లి రాము, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## అల్లూరి జిల్లాలో బీఎల్ఓ కిట్ల సామగ్రి పంపిణీ పూర్తి.



**నూటికి నూరు శాతం ఎలక్ట్రోల్ మేపింగ్ చేయాలి, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు.**

**జిల్లా కలెక్టర్ నిషాంతి. టి**

**పాడేరు, పెన్ పవర్,మే 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) పరిధిలోని బూత్ స్థాయి అధికారుల (దీూా) కొరకు కేటాయించిన పరిధిలో నూటికి నూరు శాతం ఎలెక్ట్రోల్ మ్యాపింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు ఉంటుందని పేర్కొన్నారు.
ఇప్పటికే పాడేరు నియోజకవర్గం ఎన్నికల అధికారి, ఎలక్ట్రోల్ మ్యాపింగ్ లో అలసత్వం వహించిన వారిపై (బి ఎల్ ఓ లకు )సోకాజు నోటీసులు జారీ చేసినట్లుగా జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ తెలిపారు. అలాగే అరకు నియోజవర్గం చెందిన మరి కొంతమంది
బిఎల్ ఓలకు కూడా ఎలక్ట్రోల్ మ్యాపింగ్ లో నిర్లక్ష్యం వహించిన వారికి పాడేరు సబ్ కలెక్టర్, అరకు నియోజకవర్గ ఎన్నికల అధికారి నోటీసులను జారీ చేశారు.

అల్లూరు జిల్లా, పాడేరు పరిధిలోని బూతులు అధికారులకు శనివారం ఉదయం తన ఛాంబర్ లో
బి ఎల్ ఓలకు ప్రత్యేక కిట్ల సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ జరిగింది.
గౌరవ ముఖ్య ఎన్నికల అధికారి (జజూా) ఉత్తర్వుల (రాతీ. చీశీ. 1784/జుశ్రీవఎం.దీ/ూ1/2005-26) ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఈ సామగ్రి చేరుకోగా, అందులో
మొత్తం 1,023 బీఎల్ఓ కిట్లకు సరిపడా సామగ్రిని జిల్లా యంత్రాంగానికి అందజేశారు. ఈ మొత్తం సామగ్రిని జిల్లా యంత్రాంగం క్షుణ్ణంగా తనిఖీ చేసి, రసీదులపై సంతకం చేసి స్వీకరించారు.
పంపిణీ చేయబడిన ముఖ్యమైన సామగ్రి
శ్రీ లక్ష్మి గణపతి ట్రేడర్స్ ద్వారా,భారత ఎన్నికల సంఘం (జుజ×) లోగోతో కూడిన జూట్ కిట్ బ్యాగులు (1,023), తెల్లటి క్యాపులు (1,023), త్రివర్ణ ఫోల్డింగ్ గొడుగులు (1,023), 1 లీటరు వాటర్ బాటిళ్లు (1,023), రైటింగ్ ప్యాడ్ బుక్స్, జెల్ పెన్నులు, హెచ్‌బి పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్పనర్లు మరియు ఫారం సెట్లు (ఫారం 6, 7, 8) సరఫరా అయ్యాయి.
ఎమ్.వి.ఎమ్. ఎక్విప్‌మెంట్స్ ద్వారా: స్టాప్లర్ మెషీన్లు (1,023), స్టాప్లర్ పిన్ బాక్సులు (2,046), హైలైటర్ పెన్నులు (1,023), గ్లూ స్టిక్స్ (1,023), ప్యాడ్ విత్ క్లిప్ బోర్డులు (1,023) మరియు స్టాంప్ ప్యాడ్‌లు (1,023) అందజేశారు.
ఈ సామగ్రి అంతా బల్క్ కార్టన్ బాక్సులు మరియు విడిగా (లూజ్) లెక్కింపు ప్రక్రియ పూర్తి చేసుకుని సిద్ధంగా ఉంచుకున్న త్వరలోనే వీటిని జిల్లాలోని బూత్ స్థాయి అధికారులకు (దీూాం) కిట్ల రూపంలో క్రమబద్ధంగా పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌తో విశాఖకు భారీ వరం

**రూ.1,500 కోట్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం ఎం.పీ.భరత్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30** :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.50 వేల కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద విశాఖపట్నానికి రూ.1,500 కోట్ల విలువైన మూడు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మంజూరైనట్లు విశాఖ పట్నం ఎం.పీ.భరత్ వెల్లడించారు. నగర భవి ష్యత్ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు కీలకంగా మార న్నాయని ఆయన తెలిపారు.శనివారం కలెక్ట రేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వ య, పర్యవేక్షణ కమిటీ దిశా సమావేశం అనం తరం మీడియాతో మాట్లాడిన ఎంపీ, వేగంగా పెరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకు ని నగరాలను భవిష్యత్ అవసరాలకు అనుగు ణంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్ర భుత్వం అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను తీసుకొచ్చిం దన్నారు.ఈ నిధులతో మధురవాడ జోన్‌లో ఆధునిక అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, 24 గం టల తాగునీటి సరఫరా, నగరవ్యాప్తంగా బల్క్ మరియు సెమీ బల్క్ వాటర్ సప్లై వ్యవస్థల అభివృద్ధి చేపట్టనున్నట్లు వివరించారు. ప్రాజె క్టులు మంజూరైన నేపథ్యంలో వాటి అమలును వేగవంతం చేయడం, నిధుల సమీకరణ, పనుల ను నిర్ణీత గడువులో పూర్తి చేయడంపై దిశా స మావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపా రు.గతంలో నిలిచిపోయిన పలు తాగునీటి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పునరుద్ధ రించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్య మంత్రి మార్గదర్శకత్వంలో పెండింగ్ ప్రాజెక్టులకు కొత్త రూపకల్పనతో నిధులు సమీకరించి ముం దుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.అదే వి ధంగా నగరవ్యాప్తంగా సమగ్ర మురుగునీటి నిర్వహణ, నీటి శు ద్ధీకరణ, శుద్ధి చేసిన నీటిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించే లక్ష్యం తో మరో రూ.1,500 కోట్ల ప్రాజెక్టును అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదించినట్లు శ్రీభరత్ వెల్లడించారు.దిశా సమావేశంలో నగర అభి వృద్ధి కార్యక్రమాలు, తీరప్రాంత కాలుష్య నియంత్రణ చర్యలు, అండర్‌గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ, తాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. విశాఖపట్నాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన తాగునీటి వ్యవస్థ, సమర్థవంతమైన మురుగు నీటి నిర్వహణ, పర్యావరణ పరిరక్షణతో కూడి న ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

## నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**జి మాడుగుల పెన్ పవర్** అల్లూరి సీతారామరాజు జిల్లా మండల మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమాలు సాయిరాం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా . ఆలయంలో తెల్లవారుజాము నుండి పూజా కార్యక్రమం స్వామివారికి జలాభిషేకం జరుగును. అలాగే ఈ ప్రాంగణంలో గిరిజన సాంప్రదాయ దింషా కోలాటాలు జరుగును. స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమం మధ్యాహ్నం జరుగును. అనంతరం స్వామివారి తిరువీధి ఊరేగింపు జరుగును ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సాయిరాం స్వామీజీ ఆధ్వర్యంలో కొన్ని వస్తువులు పంపిణీ కార్యక్రమం జరుగును. జై శ్రీరామ్ జై హనుమాన్.
ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే...

## డ్రైవర్ల దుస్థితి చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 30:**తాడేపల్లిగూడెం సి డబ్ల్యూ సి గోదాముల వద్ద మొక్కజొన్న లోడులతో వచ్చి స్థానికంగా దిగుమతి కాక రోజుల తరబడి నిరీక్షిస్తున్న లారీ డ్రైవర్ల దుస్థితి చూసి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చలించిపోయారు. వారి దీనస్థితిని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు లారీ డ్రైవర్లు విన్నవించుకునేందుకు రాగా ఆయన పరిస్థితిపై సమీక్షించారు. తెలంగాణ నుంచి మొక్కజొన్న లోడుతో వచ్చిన లారీల నుంచి లోడు దిగుమతి చేయకుండా సిడబ్ల్యుసి గోదాముల నిర్వాహకులు వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మార్కెట్ అధికారులతో మాట్లాడి వెంటనే మొక్కజొన్న లోడ్ దిగుమతి చేయాలని లేదంటే తానే స్వయంగా లోడు దిగుమతి చేసుకొని వారిని పంపించే ఏర్పాటు చేస్తానని డ్రైవర్లను ఇబ్బంది పెట్టొద్దు అంటూ సూచించారు. డ్రైవర్లకు ఏ సమస్య వచ్చినా నాకు తెలపాలని వెంటనే భోజనం లేక ఇబ్బంది పడుతున్న డ్రైవర్లకు భోజన ఏర్పాట్లను చేశారు. తమ పరిస్థితి చెప్పగానే లోడు దిగుమతి చేసేందుకు అధికారులతో మాట్లాడి తమకు భోజన ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంచితనానికి లారీ డ్రైవర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సమస్యపై ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి చెల్లించడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందని పేర్కొన్నారు.

# తెలుగుదేశం సీనియర్ నేత మజ్జి రత్నాలమ్మకు అంతిమ వీడ్కోలు పలికిన సియ్యారి దొన్నుదొర

**హుకుంపేట పెన్ పవర్ మే 30 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట
మండలంలోని బాకూరు పంచాయతీ గొర్లగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకురాలు మజ్జి రత్నాలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా,ఈ విషయం తెలిసిన వెంటనే అరకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొర శనివారం గ్రామాన్ని సందర్శించి ఆమె భౌతికకాయానికి పసుపు జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ, మజ్జి రత్నాలమ్మ మరణం ఆమె కుటుంబానికే కాకుండా తెలుగుదేశం పార్టీకి కూడా తీరని లోటని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రత్నాలమ్మ టీడీపీ మండల అధ్యక్షురాలిగా సేవలందించారని, గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. 2014లో బాకూరు పంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువై సేవలందించారని గుర్తుచేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రత్నాలమ్మ గారికి నివాళులర్పించిన వారిలో శతక బొంజు బాబు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు హుకుంపేట, శెట్టి లక్ష్మణుడు మాజీ జీసీసీ చైర్మన్, పాడి బాలన్న మాజీ ఎంపీటీసీ, కొర్ర తులసిరావు మాజీ మండల అధ్యక్షుడు, బొడ్డా శ్యామ్ మండల ప్రధాన కార్యదర్శి కార్యదర్శి,జనసేన మండల అధ్యక్షుడు బలిజ కోటేశ్వర పడాల్, పాడి అచ్చులమ్మ మాజీ సర్పంచ్,లకే నాగేశ్వరరావు మండల ఉపాధ్యక్షుడు, ఏడే చిట్టిబాబు ఏఎంసి డైరెక్టర్, కొర్ర సంతోష్ సీనియర్ నాయకులు, పట్టే బోయిన శంకర్ నాయుడు టి ఎన్ ఎస్ ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు, కుడేలి నూకరాజు క్లస్టర్ ఇంచార్జ్డ ఏ



సి కోఆర్డినేటర్, బోయిన త్రినాథ్ గ్రామ కమిటీ అధ్యక్షులు భారమాసి, పాడి సుమన్ క్లస్టర్ కో కన్వీనర్ ఉ మండల కోఆర్డినేటర్, జన్ని మత్య రాజు క్లస్టర్ ఇంచార్జ్, కొర్ర నరసింగ రావు గ్రామ కమిటీ అధ్యక్షుడు పాతకోట, సాంబే బాబురావు గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట్నాపల్లి, పలాసి అప్పారావు ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వన్నెపురి బాసు నాయుడు బూత్ ఇంచార్జ్, వన్నెపురి చిన్నం నాయుడు గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు మత్స్య పురం, బోయిన చిన్నయ్య యూనిట్ ఇంచార్జ్, నైని రామారావు, దూసురు కొండబాబు మాజీ సర్పంచ్, మాడగడ పంచాయతీ మాజీ ఎంపిటిసి వంతల వెంకటరావు నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కిలో సిద్దు. క్లస్టర్ ఇన్చార్జి కిలో మోహన్ దాస్. డుంబ్రిగూడ క్లస్టర్ ఇంచార్జి కొర్ర నాగరాజు టిడిపి కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.




## నేడు 2.68 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ ఏర్పాట్లు పూర్తి

**జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 30:**తూర్పు గోదావరి జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జూన్ నెలకు సంబంధించి పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు.జిల్లాలో మొత్తం 2,68,564 మంది లబ్ధిదారులకురూ.118,84 కోట్లు విలువైన పెన్షన్లను జూన్ 1వ తేదీన ఇంటి వద్ద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మొత్తాలను పెంచిన నేపథ్యంలో వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకారులు, ఒంటరి మహిళలు తదితర వర్గాలకు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, తీవ్ర వైకల్యం, పక్షవాతం, ప్రమాదాల కారణంగా మంచానికే పరిమితమైన వారికి రూ.15,000, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న అర్హులకు రూ.10,000 చొప్పున పెన్షన్లు అందజేయనున్నట్లు వివరించారు. డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి. నాగేష్ వివరాలు తెలియ చేస్తూ, జూన్ 1వ తేదీన జిల్లాలో కొత్తగా అర్హత పొందిన 231 మంది వితంతువులకు రూ.9,24,000 విలువైన పెన్షన్లను మొదటిసారిగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**

రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 30: స్తానిక మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న స్వంత ఇళ్ల స్థలాలు లేని పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు కోరారు. శనివారం 14,15,16, వార్డులలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిటీ సమితి ఆధ్వర్యంలో దరఖాస్తులు రాశారు.ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతాయని మధు గుర్తు చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల లోపు మున్సిపల్ కార్మికులకు రెండు సెంట్లు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో భూ పోరాటం చేస్తామని మధు అన్నారు

సిటీ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనువాస్ స్పందించి మున్సిపల్ కార్మికుల కు ఇళ్లపట్టాలు ఇవ్వాలని మధు కోరారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం వెంకటేశ్వరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దానాల దుర్గమ్మ, కాకి శారద, సిటీ జే. సరస్వతి, వి సుకున కిలారి వీర వెంకటరావు అల్లం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనుల్లో ఎలుగుబంటి కలకలం



**భయాందోళనలో కడుతుల గ్రామస్తులు.**

**అటవీ శాఖ అధికారులు స్పందించాలని కోరుతున్న ప్రజలు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 30.**మండలంలో గల పనసపుట్టు పంచాయితీ, కడుతుల గ్రామ సమీపంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల కోసం వెళ్లిన ఉపాధి కూలీలకు ఎలుగుబంటి ఎదురై కలకలం సృష్టించాయి. గ్రామ సమీపంలో గల జీడి తోటలో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేశాయి. ఉపాధి హామీ కూలీలు ఎలుగుబంటిని తరుముటకు ప్రయత్నించగా అవి భయపడకుండా ఉపాధి కూలీల వైపు రావడంతో అందరూ భయాందోళనతో పారిపోగా, గ్రామంలో యువకులు కర్రలు పట్టుకొని కేకలు వేస్తూ ఎలుగుబంటినీ తరుమగా అవి గ్రామ సమీపంలో గల అడవిలో పారిపోయింది. అయితే అడవిని వదిలి జనావాసాల్లోకి వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, సంబంధిత అటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటినీ బంధించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ధూళిపుట్టు, చిల్లీపుట్టు, బరడ సరిహద్దు గ్రామాల్లో శనివారం ఆ ఎలుగుబంటి సంచరించినట్లు పలువురు తెలిపారు. మామిడి పండ్లు, జీడి మామిడి సీజన్ కావటంతో ప్రజలు గుంపులుగా కలిసి వెళ్లడం ఉత్తమమని, ఎలుగుబంటి సంచారం వల్ల గ్రామంలో కలకలం రేగుతుండగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు.

## జిల్లా పోలీసు శాఖలో పదవీ విరమణ పొందిన అధికారులకు సత్కారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మే 30:**తూర్పుగోదావరి జిల్లా పోలీసు విభాగంలో పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్.నిర్వహించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవీ విరమణ చేసిన కె. ఆంజనేయులు, సబ్ ఇన్‌స్పెక్టర్ (జిల్లా స్పెషల్ బ్రాంచ్) ఆర్.డి. సోమేశ్వరరావు,అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (జిల్లా స్పెషల్ బ్రాంచ్) కొప్పిశెట్టి రామకృష్ణ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఉండ్రాజవరం), చిట్టిబొమ్మ వరప్రసాద్ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏ.ఏ.ఓ. జిల్లా పోలీసు కార్యాలయం) లను జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ శాలువ కప్పి ఘన0గా సన్మానం చేసి సత్కరించి, జ్ఞాపికను అందజేసినారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వీరు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడినారు. వారి భావి జీవితం నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి (ఎస్.బి) బి. రామకృష్ణ , డి.ఎస్.పి (ఏ.ఆర్) టి.ఆర్.కె రవి కుమార్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదం



**సెట్రాజ్ సీఈఓ ఎస్.వి.కె. కాశీ విశ్వేశ్వరరావు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 30:**విద్యార్థులు, యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని సెట్రాజ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్.వి.కె. కాశీ విశ్వేశ్వరరావు అన్నారు.

స్తానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను శనివారం సెట్రాజ్ సీఈఓ ఎస్.వి.కె. కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎం.ఎం. శేషగిరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రామచంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మర్ కోచింగ్ క్యాంపుల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, ఉషు విభాగాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను కలిసి వారి ప్రతిభను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్ శిక్షణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా సెట్రాజ్ సీఈఓ మాట్లాడుతూ ఉషు వంటి ఆత్మరక్షణ క్రీడల్లో బాలికలు పాల్గొనడం అభినందనీయమన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రామచంద్రరావు మాట్లాడుతూ తమకు ఇష్టమైన క్రీడను ఎంపిక చేసుకుని వ్యాయామం చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండగలరని సూచించారు.జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎం.ఎం. శేషగిరి మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంపుల్లో చేరిన క్రీడాకారులు క్యాంపు ముగిసిన తర్వాత కూడా సాధనను కొనసాగించాలని సూచించారు. క్రీడల్లో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణతో పాటు నిరంతర సాధన అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి వచ్చిన క్రీడా యాప్‌లో ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు, క్రీడాకారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో స్వచ్ఛ విశాఖ లక్ష్యం

**పరిశుభ్రత ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం కీలకం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఆప రేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమం గా మార్చి స్వచ్ఛమైన విశాఖ నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని దక్షిణ నియోజ కవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.ఆపరేషన్ క్లీన్ స్వీప్ రెండో వారంలో భాగంగా శనివారం 38వ వార్డు బుక్కా వీధిలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయు డు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం. నాగ లక్ష్మితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆలోచ నలతో రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర మైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమా న్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెండో వారం లో స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, కాలువలు, వెనుక సందుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ట్లు చెప్పారు.మున్సిపల్ సిబ్బంది కృషితో పా టు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఇంటిలో వ్యర్థాలను నాలుగు రంగుల డస్ట్‌బిన్లలో వేరు చేసి జీవీఎం సీ సిబ్బందికి అందించాలని సూచించారు. వారానికి ఒక రోజు పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా నగరాన్ని మరింత అందం గా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు.

కాలువలు, డ్రెయిన్ల శుభ్రత వల్ల వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగునీటి సమస్యలు తగ్గ డంతో పాటు దోమల వ్యాప్తిని కూడా అరికట్టవ చ్చని తెలిపారు.జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య మాట్లాడుతూ నగరవ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రతి వార్డులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలి పారు. వర్షాకాలానికి ముందు డ్రెయిన్లు, నాలా లు, వెనుక సందులను శుభ్రపరచడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యమన్నారు.

అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ, దోమల నివారణ, నాలుగు బిన్‌ల వినియోగంపై ఏర్పా టు చేసిన అవగాహన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం కాలువల శుభ్రత కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, శాని టేషన్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, మాజీ కార్పొరేటర్ బి. ఉమామహేశ్వరరావు, గోడే నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోకి ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గ ముఖ్య నాయకుల చేరిక..



ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరిక

పెన్ పవర్. మే 30 జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు కోరుకొండ కార్యాలయంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సమక్షంలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బత్తుల వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు పార్టీ ప్రణాళికలకు ఆకర్షితులై ముఖ్య నాయకులు పార్టీలో చేరడం చాలా సంతోషకరమన్నారు. సామాజిక న్యాయం మరియు ప్రతి ఒక్కరి సంక్షేమం ధ్యేయంగా జనసేన పార్టీ కృషి చేస్తుందని, కొత్త నాయకుల చేరికతో మండలంలో పార్టీ మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పార్టీలో చేరినవారు

జిల్లా ప్రెసిడెంట్ తూరపాటి వెంకటేశులు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెన్నూరి రామస్వామి,జిల్లా సెక్రటరీ వానరాశి యాదగిరి ,జిల్లా సెక్రటరీ రామిశెట్టి గణేష్,దివాన్ చెరువు ప్రెసిడెంట్ తూరపాటి గణపతి,సెక్రటరీ వానరాశి యాదగిరి కోరుకొండ ప్రెసిడెంట్ తూరపాటి లోవరాజు కోరుకొండ సెక్రటరీ పేర్ల రాంబాబు ముఖ్య నాయకులు తూరపాటి వెంకన్న,వానరాశి వెంకటేశులు,చెన్నూరి గన్నియ్య,చెన్నూరి రామస్వామి, తూరపాటి గణపతి, పేర్ల శ్రీను,వానరాశి సుధాకర్,వానరాశి శ్రీను,కళ్యాణం నూకరాజు,కడమంచి రాజు,పేర్ల పాపారావు, వానరాశి లోవరాజు, చెన్నూరి వెంకటరమణ, వానరాశి ఈశ్వరావు, వానరాశి పెంటయ్య, వానరాశి వెంకటస్వామి, చెన్నూరి రాజు, మండలంలోని ముఖ్యమైన నాయకులు చేరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, బదిరెడ్డి దొర, శివరామకృష్ణ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చెయ్యాలి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 30:**మెట్టఉప్పరగూడెం గ్రామం మోడల్ ప్రైమరీ స్కూల్ నందు నిర్వహించిన బడి పిలుస్తుంది లో భాగంగా స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం లో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి 1 వి.హనుమ ప్రభుత్వం అందిస్తున్న విద్యా కార్యక్రమాలు, పాఠశాలల్లో సౌకర్యాలు, విద్యార్థుల భద్రత, విశాల క్రీడా మైదానాలు, అపార అర్హత, శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు చే భోదన డా.సర్వేపల్లి విద్యార్థి మిత్ర కిడ్స్,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, కార్యక్రమం అమలు పనితీరు ను తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలలోనే జరుగుతుంది అని తెలియజేశారు. ఐదు సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాల వయసు వరకు విద్యార్థులందరూ బడిలోనే ఉండాలని తెలిపారు. మన ఊరు మన బడిని అభివృద్ధి పరచుటకి గ్రామస్థులు కలిసి రావాలి అని ఎమ్ ఈ ఓ కోరడం జరిగింది

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ నాగుల మీర, నాగమణి, కమల జ్యోతి, ప్రత్యూష, సి ఆర్ పి లు చందర్రావు నాని పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల్లో అటవీ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహనకు మెగా మైక్ ఫోన్ల పంపిణీ



**గంగవరం, పెన్ పవర్, మే 30:**గిరిజన గ్రామాల్లో అటవీ సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు అటవీ శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అడ్డతీగల సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి (ఎస్డీఎఫ్వో) జె.వి. సుబ్బారెడ్డి శనివారం అటవీ శాఖ సిబ్బందికి మెగా మైక్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగవరం మండలంలోని ఆర్డిపురం రిజర్వ్ ఫారెస్ట్ పరిసర ప్రాంతాల్లో పులి సంచారంపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో వన్యప్రాణుల సంచారం, అటవీ సంరక్షణకు సంబంధించిన అంశాలపై ప్రజలకు సకాలంలో సమాచారం అందించేందుకు మెగా మైక్ ఫోన్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఫోక్సపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న అటవీ శాఖ సిబ్బందికి ఈ మెగా మైక్ ఫోన్లను అందజేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పోక్స్ పేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు.

# గజ్జరం చెరువులో తాడిచెట్టు లోతులో మట్టి తవ్వకాలు-జాడలేని అధికారులు





**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 30:**తాళ్ళపూడి మండలంలోని గజ్జరం పంచాయతీ పరిధిలోని కిట్టమ్మ చెరువులో మట్టి తోలకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ తోలకాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయో, లేదో తెలియదు. కాని తాడిచెట్టు లోతులో మట్టిని తవ్వేస్తున్నారు. ఒకవేళ అనుమతులు ఉంటే కొంత లోతు వరకు ఉంటుంది. గజ్జరం గ్రామంలో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్థుల నుండి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చెరువును పరిశీలించి, ప్రభుత్వ ఆస్తిని కొల్లగొట్టిన వారెవరో తెలుసుకొని, ఆస్తి రికవరీతో పాటు వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

# ప్రాణ రక్షణకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి

గంగవరం సెంటర్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ఎస్సై వెంకయ్య





**గంగవరం, పెన్ పవర్, మే 30:** రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు వాహనదారుల ప్రాణ భద్రత దృష్ట్యా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గంగవరం ఎస్సై వెంకయ్య సూచించారు. ఈ మేరకు శనివారం గంగవరం సెంటర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకయ్య మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం కేవలం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని అన్నారు. చాలా రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాల కారణంగానే ప్రాణనష్టం సంభవిస్తోందని, హెల్మెట్ ధరించడం ద్వారా అలాంటి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రత్యేక తనిఖీల సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించి, రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని వివరించారు.ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై తెలిపారు. రహదారులపై వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించి తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ఎటపాక పెన్ పవర్ మే 30:** పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక పంచాయతీ వీరయ్యగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు వారం రోజుల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ఉపాధి కూలీలకు ఉపశమనం కల్పించేందుకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి గద్దల రమణయ్య, జగ్గవరం ఫారెస్ట్ అధికారి, హైదరాబాద్‌కు చెందిన ఏపూరి శ్రీధర్ దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని గణేశుడు శ్రీనివాస్, గద్దల రమణయ్య, గోడ్ల శ్రీనివాస్, గుడిమల్ల రాము, పెన్ పవర్ వెంకట్ తదితరులు ముందుండి విజయవంతం చేశారు. కూలీలు దాతలకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు

# ప్యాకేజీ -3 పార్కులను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం పెన్ పవర్, మే 30:**నగర ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించేలా మున్సిపల్ పరిధిలోని పార్కుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. శనివారం ఇంజనీరింగ్ అధికారులతో కలసి ప్యాకేజీ–3 లోని పార్కులను పరిశీలించారు. సింహాచల నగర్ పార్క్, గాంధీపురం–4 లోని పార్కు, సుబ్బారావుపేట పార్కు, నారాయణపురం మునిసిపల్ పార్కు, ఆవాస పార్కు, జనార్ధన్ నగర్ పార్కులను సందర్శించి.. ప్రణాళికాబద్దంగా, ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు పలు సూచనలు చేశారు. ఎక్కువ మంది వాకింగ్ చేయడానికి అనుకూలంగా తగినంత స్థలం ఉండేలా వాకింగ్ ట్రాక్ లను విశాలంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కులోనూ కనీస వసతులు ఉండేలా చూడాలని, త్రాగునీరు, టాయిలెట్లు, లైటింగ్, ప్రహరీ, గేటు, సేదదీరడానికి బెంచీలు, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ ఉండేలా చూడాలన్నారు. పార్కు విస్తీర్ణం, అనుకూలతను బట్టి షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టు, జిమ్ పరికరాలు, పిల్లల ఆట పరికరాలు వంటివి ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి వేళల్లో పార్కు సురక్షితంగా ఉండేందుకు విద్యుత్ దీపాలు ఉండాలన్నారు. ప్రజలను భాగస్వాములను చేసి పార్కు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఈఈ మాధవి, ఏడీహెచ్ అనిత, ఏఈ సత్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# శ్రీరంగపట్నం బురద కాలువ సమస్యపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముందస్తు యాక్షన్ ప్లాన్..

-- రైతులకు పంట నష్టం రాకుండా కాలువ పూడికతీత పనులకు ఆదేశం



**కోరుకొండ, పెన్ పవర్, మే 30:**కోరుకొండ మండలం శ్రీరంగపట్నం పరిధిలోని బురద కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, రైతులకు పంట నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రంగంలోకి దిగారు. కోరుకొండలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీరంగపట్నం ప్రాంత రైతులతో ఆయన శనివారం ఉదయం ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు తమ ప్రాంతంలో బురద కాలువ కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను, కాలువ పూడికలు పేరుకుపోవడం వల్ల పంట పొలాలకు జరుగుతున్న నష్టాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు.

రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయానికి,రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. శ్రీరంగపట్నం బురద కాలువ సమస్య తీవ్రతను గుర్తించామని, వర్షాకాలం మరియు పంటల సీజన్ ప్రారంభం కాకముందే ముందస్తు జాగ్రత్తగా కాలువ మరమ్మత్తుల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ విషయంపై జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ ని కలిసి శ్రీరంగపట్నం గ్రామంలో బురద కాలువ సమస్యను తక్షణమే పరిష్కరించాలని దానికి సంబంధించినటువంటి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన బురద, గుర్రపుడెక్క మరియు పూడికలను తక్షణమే తొలగించడానికి (పూడికతీతలు చేయించడానికి) అవసరమైన యంత్రాలను, సిబ్బందిని రంగంలోకి దించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పంటలు చేతికి వచ్చే సమయానికి లేదా భారీ వర్షాలు కురిసే సమయానికి కాలువ పొంగి పొర్లకుండా, రైతులకు ఎలాంటి పంట నష్టం వాటిల్లకుండా ముందస్తుగానే కాలువ గట్లను బలపరచడం, మరమ్మత్తులు చేయడం వంటి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో శ్రీరంగపట్నం పరిధిలోని పలువురు రైతు ప్రతినిధులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com